Reg. No. 1118. విడిపత్రిక ఒకఅణా.

ఆంధ్రపత్రిక

Founder : K. NAGESWARA ROW

VOL 31. THE ANDHRA PATRIKA MADRAS, SATURDAY, 23-9-1944 No 141

316129

చందా వివరాలు

ఆదివారం వారపత్రిక

సంవత్సర చందా	రు 6-0-0	అర్ధసంవత్సరం చందా	రు 3-8-0

దినపత్రిక, ఆదివారంసంచికతో కలిసి—		ఆదివారం సంచిక గాక—	
సంవత్సరానికి	రు 26-0-0	సంవత్సరానికి	రు 20-0-0
అర్ధసంవత్సరం	13-8-0	ఆరుమాసాలకు	10-4-0
3 మాసాలకు	6-12-0	3 మాసాలకు	5-4-0

"సంభాషణలు ఆశావంతంగానే సాగుతున్నాయి" —జిన్నా

తమ ఆశయాలీడేరగలవని లీగ్‌నాయకుని నమ్మకం

అంగీకారావకాశం లేకుంటే సంప్రతింపులను విరమించుకునే వారట!

(స్వకీయ విలేఖరి)

బొంబాయి, సెప్టెంబరు 22:—

నిన్నటిదినం రాత్రి జిన్నాగారు తన భవనంలో రంజాను పండుగ సందర్భమున బొంబాయి రాష్ట్రము ముస్లిం సమితి కార్యవర్గంవారికి విందు జరిపిరి. బెంగాలులో ఆక్టింగు చీఫ్ జస్టిసుగ పనిచేసి ఇండియా మంత్రికి అడ్వైజరుగ నియమింపబడిన సర్ టోరికు అమీరు అలీగారుకూడ విందునకు వచ్చియుండిరి. ఆ విందు సందర్భంలో జిన్నాగారు తనకు సహజమగు మౌనాన్ని విడనాడి కులాసాగ కబుర్లు చెప్పసాగిరి. గాంధితో సంభాషణలు ప్రారంభమైనప్పటి నుండి జిన్నాగారు మితభాషిగ నుండిరి. గాంధిగారితో తాను జరుపుచున్న సంభాషణలగూర్చి విందుకు వచ్చినవారితో మాట్లాడుచు జిన్నాగారు ఇట్లు చెప్పిరి:—

"అనుకూల ఫలితాలు కలుగునని ఆశించుటకు వీలగు విధముననే ఈ సంభాషణలు సాగుచున్నవి. సంభాషణలధోరణి, పేరు విధంగవుండిన మే మిరువురము ఎన్నడో విడిపోయి దేశీయుల మనోవేదనను అంతమొందించి యుండెడివారము. ముస్లిం సమితి వారి కోరికలు ఫలించునని నా మట్టుకు నాకు విశ్వాసం ఏర్పడినది. ఈ సంభాషణలు ఫలప్రదంగ ముగియవలెనని మీ రందరు ప్రార్థనలు సలుపవలెనని కోరుచున్నాను"

పెక్కు అంశాలపై ఏకాభిప్రాయం

బొంబాయి, సెప్టెంబరు 21:—ఈవారంలో గాంధి జిన్నా సంభాషణలు ముగియునని విశ్వసనీయమగు వర్గాలద్వారా తెలియుచున్నట్లు ఓరియంటు ప్రెస్‌వార్త తెలుపుచున్నది. ఉభయ నాయకులకు పెక్కు అంశాలపై ఏకాభిప్రాయం కుదిరిన దనియు, ఈ నిర్ణయములను కాంగ్రెసు కార్యసంఘం, ముస్లింసమితి కార్యవర్గం పరిశీలించువరకు ఎట్టి వివరములు బహిరంగ పరుపబడవనికూడా ఓరియంటుప్రెస్‌వార్త తెలుపుచున్నది.

సంభాషణలు ముగిసినవు జిన్నాగాంధిగార్లుకలసి ముక్తసరిగ ఒకటన్న ప్రకటనను మాత్రమే గావించెదరనియు ఉభయులు గావించుకొనిన నిర్ణయములుగాని తదితర వివరములు గాని ప్రకటింపబడవనియు తెలియుచున్నది. గాంధి జిన్నాగారు పెక్కు సమస్యలగూర్చి చర్చించిరనియు, తమ సహచరులతో సంప్రదించిన పిమ్మటనే ఈ నిర్ణయములను ప్రకటించెదరనియు తెలియుచున్నది.

ఈ సందర్భములో యీ క్రింది కార్యక్రమం అనుసంధింపబడునని తెలియుచున్నది: సంభాషణలు ముగియగనే జిన్నాగారు అఖిలభారత ముస్లిం సమితి కార్యవర్గాన్ని సమావేశపరచి గాంధి గారితో తాను గావించుకొనిన ఒడంబడికను వారికి సమర్పించి వారి అంగీకారమును పొందెదరు అటుపిమ్మట కాంగ్రెసు నాయకులను విడుదల చేయవలయునని ప్రభుత్వవారిని కోరుచు ముస్లిం సమితి కార్యవర్గం ఒక తీర్మానం గావించును.

ఇదమధ్యంగ కాంగ్రెసు కార్యసంఘ సభ్యులు విడుదలచేయబడిన వారుకూడ ఈ ఒడంబడిక పరతులను అంగీకరించినపిమ్మట కాంగ్రెసు ముస్లింలీగు కలసి ప్రభుత్వాధికారములను ప్రజాప్రతినిధులపర మెలర్పవలెనని బ్రిటిషుప్రభుత్వమును కోరును.

ఈసమయంలో రాజీ కుదుర్చుకొనుటలో ఎంతో అవసరమని ఉభయనాయకులు పూర్తిగ గుర్తెరిగియున్నారనియు, ఈ కారణంవల్ల రాజీ చడక ఉభయులు విడిపోరనియు అన్ని

2-వ పేజీ చూడుడు

బ్రిటనులో కొండంత ఆశాశ్రద్ధలు

గాంధీ జిన్నాగార్లకు భారత మిత్రుల తంతిపర్తమానం

లండను, సెప్టెంబరు 20 : గాంధీ-జిన్నా సంప్రదింపుల ఫలితాన్నిగురించి కొండంత ఆశాశ్రద్ధలు ఇక్కడ భారతీయ స్థవహారులపట్ల పానుభూతిగల బ్రిటిషు ప్రజల్లో యథాప్రకారంగానే కనబడుతున్నవి. నిన్నటిరోజున గాంధీ-జిన్నాగార్లకు ఇక్కడనుంచి పంపిన ఒక 'అఖిలపక్ష తంతి వర్తమాన'లో సంకేతాలు ఇట్టి వారిలో ఒకతె అయిన కార్బెట్ అమ్మబైసతి తదితర భారతమిత్రులందరితోపాటు తానున్న ఒక గృష్టికర ఫలితాన్నే బహు ఆదుర్దాగా ఎదురుచూస్తున్నట్లు నేడు చెప్పెదరని యునైటెడ్ ప్రెస్సు విలేఖరికి తెలియవచ్చింది.

లండనుపై రెక్కలబాంబులు

లండన్, సెప్టెంబరు 21 : దక్షిణ ఇంగ్లాండుపైన, లండను ప్రాంతాలపైన నిన్నటిదినం, జర్మనులు రెక్కలబాంబులను ప్రయోగించారు. అగ్ని, ప్రాణనష్టాలు కలిగినయ్యాని తెలియవచ్చింది

21 తేదీ మంత్రాంగం

100 నిమిషాలకు పైబడింది

బొంబాయి, సెప్టెంబరు 21 : గాంధీ-జిన్నా సమావేశం నేడు 100 నిమిషాలకు పైబడి సాగింది. నిర్ణయించుకొన్న ముహూర్తానికి అయిదు నిమిషాలు ముందుగానే గాంధీగారు జిన్నాగారి బసకు పెట్లుతోక్కారు.

తమ సమావేశం ముగిసిన పిమ్మట జిన్నాగారు బయటకివచ్చి, మళ్లీ తాము రేపు సాయంకాలం 5½ గంటలకు కలసుకోబోతున్నామని ప్రకటించారు.

జర్మన్‌సేనలవెనుకంజ

ఇక అసంభవమని నాజీ ప్రతినిధి హెచ్చరిక

లండన్, సెప్టెంబరు 21: "లొంగుబాటు అనేపదం మన నిఘంటువులో వుండడానికే వీల్లేదు, కామ్రేడ్స్! ప్రస్తుత పరిస్థితి ఎంత ప్రమాదభరితంగా పరిణమించిందో మీకు తెలుసా? మనఇళ్లూ వాకిళ్లనూ, భార్యా బిడ్డలనూ, మనపవిత్రభూభాగాన్ని రక్షించడానికే మనం ఈనాడు పోరాడుతున్నాము. ఇక కొత్త తిరోగమనం సాగించడం అసంభవం. జర్మనీ నడిగడ్డపైనే ఇప్పుడు పోరాటం సాగిస్తున్నాము.

మిత్రసేనల పురోగమనాన్ని అరు నూరైనా, నూరు అరైనా ఇక అరికట్టితీరాలి. మిత్రదళాలకు బిడుగుడుగా ప్రతిదళాల విధానం తప్పకుండుతున్నదని మీరు నమ్మకచ్చు — ఐతే, వాటి వివరాలు మీకు తెలియకపోవచ్చు," అని జర్మన్ మిలిటరీ ప్రతినిధి జర్మన్ సేనలకు రేడియోద్వారా హెచ్చరిక చేశాడు.

మిత్రకవచదళాల తాకిడి

రైన్‌వద్ద జర్మనుల హోరాహోరీ ప్రతిఘటన

లండన్, సెప్టెంబరు 21:—బ్రిటిష్‌సేనలు రైన్‌నదిపైగా వాయవ్య జర్మనీలో ప్రవేశించకుండా జర్మనులు ఒకవైపు హోరాహోరీగా ప్రతిఘటన సాగిస్తున్నప్పటికీ, మరొకవైపు అమెరికన్ ప్రథమ, తృతీయసైన్యాలు మోసెల్లీనదిపైగా సీగ్‌ఫ్రీడ్ శ్రేణిపై బలీయమైన కవచదళాలను మరీ విరివిగా ప్రయోగిస్తున్నవని రాయిటర్ ప్రత్యేకవిలేఖరి వ్రాస్తున్నాడు.

ఆకెన్‌కు ఉత్తరంగా 12 మైళ్లదూరంలో ప్రథమసైన్యం జర్మనీ సరిహద్దును రెండుమైళ్ల వెడల్పునబాటి గైలెంకిర్షెన్ అనే పట్టణాన్ని చేరుకున్నది. ఆకెన్‌చుట్టూ ప్రస్తుతం యుద్ధపరంపర సాగుతున్నది.

స్టోల్‌బర్గు పీఠభూమిలో ఇప్పటికీ బాహాబాహీ యుద్ధం జరుగుతున్నది. పట్టణానికి ఆవలగావున్న జర్మన్ రక్షణస్థానాలను మిత్రశిరంగులు నుగ్గునుగ్గు చేస్తున్నవి. ఆకెన్‌కు ఆగ్నేయంగాకూడా అమెరికన్ కవచదళాలు తీవ్రమైన మట్టడులు సాగిస్తున్నవి.

మధ్యరంగంలో మిత్రవిమానాలు జర్మన్ రైలుమార్గాలను పరిధ్వంసం చేస్తున్నవి. బ్రేర్‌కు ఉత్తరంగా సీగ్‌ఫ్రీడ్ శ్రేణిపై జరుగుతున్న యుద్ధ ఉగ్రతం హెచ్చుతున్నది.

శీఘ్రపురోగమనం ఫలితంగా జనరల్ పాటన్ తృతీయసైన్యం మెట్జ్‌కు ఆగ్నేయంగా విశాలరంగంలో చేరింది.

నాన్సీకి 18 మైళ్లు ఈశాన్యంగావున్న పటోశాలిక్స్ పట్టణం వద్ద కూడా ఇంకా యుద్ధం సాగుతూనే వున్నది.

స్టోల్‌బర్గ్ పట్టణంలో ఇంటింటివద్ద భయంకరమైన, అతి కాఠిణ్యమైన యుద్ధం సాగుతున్నదని అమెరికన్ సైన్యంలో వున్న రాయిటర్ ప్రత్యేకవిలేఖరి వ్రాస్తున్నాడు. డ్యూరెన్, ట్రూమ్, బిట్‌బర్గు పట్టణాలపై మిత్రదళాలు విరివిగా దాడులు జరిపిన.

మోసెల్లీనదివద్ద

జనరల్ పాటన్ సేనలు కొత్తదికి తాళలేక జర్మన్‌దళాలు తిరోగమనం సాగిస్తున్నవనీ, అమెరికన్‌సేనలు మోసెల్లీనదిని చేరినవనీ రాయిటర్ విలేఖరి వ్రాస్తున్నాడు. జర్మనులు తమకు వెనుకగావున్న వంతెనలన్నిటినీ ధ్వంసంచేశారు. తూర్పు మోసెల్లీనది కొన్ని భాగాలను కాపాడుకోవాలని జర్మనులు స్థిరంగికాల్పులు ప్రారంభించారు.

మిత్రసేనలు బెల్జియంలో లియోపోల్డు కాల్వ ఉత్తరభాగంలో బెల్జియన్ సేనలు సముద్రతీరం వరకు చేరినవి. అంట్వెర్పు పట్టణంగా వున్న షెల్డునది వద్ద ప్రధాన నౌకాశ్రయాలు చేరినవి.

ఆంధ్రులభావి కర్తవ్యం

మహాసభాధ్యక్షులు సర్ విజయా హెచ్చరిక

చెన్నపురి, సెప్టెంబరు 22 : "వరాయిప్రభుత్వంనుంచి మనకు ఇంతకన్న వేరే సమాధానం వస్తుందని అనుకోవటం తప్పు. గవర్నరు 'నాస్తి' శబ్దంలో ఆశ్చర్యంలేదు. కొత్తా లేదు. ఇదివరకు మూజువాణీగా చెప్పినదాన్నే ఇప్పుడు కాగితంమీదకు ఎక్కించారు. అందువల్ల మనం నిస్పృహచెందవలసిన పనిలేదు. మనకు రాష్ట్రం రావలసివస్తే భారతీయులమైన మన నుంచే రావాలి గాని పరప్రభుత్వం దానమిచ్చేదికాదు. ఆంధ్రులంతా ఈ సమాధానం కారణంగా తమ ఆందోళన ఇనుమడింపజేసి తమ విధిని నెరవేర్చాలి." అని సర్ విజయాగారు మా ప్రతినిధి సందర్శించగా "ముందు కర్తవ్యాన్ని" గూర్చి చెప్పారు. తిరుపతిరీర్మానం ఆచరణలో పెట్టడానికి కార్యవర్గసమావేశం 30 వ తేదీ ఇక్కడనే విలుస్తున్నామనీ, సభ్యులంతా తప్పక హాజరుకావాలనీ గూడా చెప్పారు.

సర్ విజయాగారి కాగా ఇట్లా చెప్పారు: ఇక మనలో మనకు విభేదములనుట. ఇంగ్లాండులో జర్మనీకి అనుకూలురు వేళ్లమీద లెక్కించినంతమంది వుండవచ్చు. అందువల్ల ఇంగ్లండు అంతా జర్మనీకి సుముఖమే అని ఎవ్వరూ అనరు. అదే విధంగా రాయలసీమలో ఎవరో కొందరు కాదంటున్నారని ఆంధ్రరాష్ట్రమే వల్లకాదనటంకన్న మూర్ఖత్వంవుండబోదు. ఇట్టి ప్రతిఘటనలు ఎప్పుడూ ఎల్లకాలమూ అన్నివేళల్లోనూ వుండితీరుతాయి. కనుక ఈ రంధ్రాన్వేషకుల మనము పరిగణించరాదు.

మనకు విజయం నిశ్చయం

మనకు విజయము నిశ్చయించు వరకు పల్లెకూ, వాడవాడకూ మన రాష్ట్రమంత్రం వ్యాపింపచెయ్యాలి. సభలు, సమావేశాలు జరిపి దేనికోసం పోరాటమో గవర్నరు సమాధానాన్ని ఖండిస్తూనూ, తిరుపతిలో ఆంధ్రమహాసభ చేసిన తీర్మానాలను పురస్కరిస్తూనూ ఆంధ్రుల తమ మనోభావాన్ని నలుదిక్కులా చాటాలి.

హిట్లర్‌నుగురించి జర్మనీమౌనం

హిట్లర్‌ను గురించి జర్మనీలో ఎవరూ ఏమీ మాట్లాడరనీ, అందరూ ఆ విషయంలో మౌనం వహించి ఉన్నారనీ జర్మనీ కారాగారాల్లోంచి వచ్చినవారు చెపుతున్నట్లు 'డెయిలీ మెయిల్' ప్రకటించింది.

పతిత జర్మనీయెడల వైఖరి

కరుణాకటాక్షాలకు తావులేదు

అమెరికా, బ్రిటన్ ప్రముఖుల అభిప్రాయాలు

వాషింగ్టన్, సెప్టెంబరు 21: జర్మనీలో ఏర్పడగల అరాచక పరిస్థితులు నెదుర్కొడానికి అవసరమైన చర్యలన్నిటినీ తీసుకున్నామని అమెరికా ప్రభుత్వకార్యదర్శి కార్డెల్‌హల్ గారు నేడొక ప్రకటనలో తెలిపారు. ప్రజలకు కాల్పవలదనీ, ఇతరమైన ఏబాంటి అత్యాచారాలూ జరుపరాదనీ జర్మనులకు హెచ్చరిక గావింపబడెననియు, యూరప్‌ను ఇంతా హింసపాలు చేయకుండా జర్మనుల నివాసించుట పరిణామైనదనీ కూడా వీరుప్రకటనలో చెప్పారు.

కరుణాకటాక్షాలకు తావులేదు

బార్టిమోర్, సెప్టెంబరు 21: జర్మనీ, జపాన్ దేశాలకు గావింపబడు సంధిసూచనలలో కరుణాకటాక్షాలకుగాని దయాదాక్షిణ్యాలకుగాని తావు లేదంటూ అమెరికాయుద్ధశాఖాసహాయకార్యదర్శి రాబర్టుపాటర్‌సన్ గారు నిన్న ఇచట గావించిన ప్రసంగంలో చెప్పారు.

"మిత్రరాజ్యాలకు విజయం తప్పదు. అదిన్నీ త్వరలోనే రాగలదు. జర్మనీ, జపాన్ దేశాలకు తేలికపరతులు నిచ్చి విజయఫలితాన్ని వృథాచేయరాదు. వారుచేసిన ఘాతుకాలకు బాధ్యత అంతా కొద్దిమంది నాయకులపై వేసి కారుణ్యం చూపుమని ప్రార్థించుకడినంతమాత్రాన, మనం వారిదివరలో చేసిన దారుణకృత్యాలను మరచిపోరాదు. మనం వారి అమానుష కృత్యాలను స్మృతిలో ఉంచుకోవాలి. మనలో కొందరు, దయా లేశకరణ గలవారు, అలాంటి ప్రార్థనలకు లోబడిపోవచ్చును. యుద్ధసాధనాలు జర్మనీ, జపాన్ చేతుల్లో వుండేవరకూ శాంతి ఏర్పాటు జరిగితే మనం మరో ప్రపంచ యుద్ధానికి మార్గాన్ని ఏర్పరచినవారమౌతాం.

లీప్జ్, సెప్టెంబరు 21 : యుద్ధానంతరం జర్మనీయెడల అవలంబించవలసిన వైఖరిని నిర్ణయించే విషయంలో లేశమైని దయారసభావాలతో పెడమార్గాలను పట్టరాదని బ్రిటిష్ ట్రేడ్ యూనియన్ కాన్గ్రెస్ ప్రధాన కార్యదర్శి సర్ వాల్టర్ సిట్రైన్ గారొక హెచ్చరిక చేసినారు. స్వతంత్రమంటివనీ, చెడ్డవనీ, జాతుల విభాగింపలేకూడదని ఆయన అన్నారు.

"జర్మనీకి న్యాయం జరగడం అంటే, జరిగిన విషాదసంఘటనలకు జర్మన్ ప్రజలు ప్రతీకారం అనుభవింపకుండా చేయడం కాదు. ప్రజాస్వామ్య సూత్రాల నాచరణలో పెట్టలేనిస్థితికి జర్మనీ వచ్చిందని నా అభిప్రాయం. పతనం సమీపించినప్పుడు పశ్చాత్తాపం ఆఖరు నిమిషంలో కలిగితే నిజమైన నాజీలు ఎవరో నాజీలు కానివారెవరో నిర్ణయించడం చాలా కష్టం. స్థవహారాలు సర్దుగా జరిగిపోతూవుంటే, నాజీ వ్యతిరేకత నిదర్శనం లేకుంటే, జర్మన్ ప్రజలు చాలా పెద్దమాటలు చెప్పుతారు."

పెక్కు అంశాలపై ఏకాభిప్రాయం

ఈజిప్టు ప్రాంతం నుండి జర్మనుల పలాయనం

కైరో, సెప్టెంబరు 21 : ఈజిప్టు దీవుల నుండి జర్మనులు యింకను విమానాలపై సైనికులను పంపివేయుచున్నారు. ఈ ప్రయాణం రాత్రులందే జరుగుచున్నది నాకలపై గ్రీసు తీరమునకు పోవుటకు వారికి వీలుకానున్నది.

ముంగిపోయిన ఆహారసరకులు

కేంద్రశాసనసభకు అజ్జరనుమెంటు తీర్మానాలు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 21: బెంగాలులోను బిహారులోను నిలవచేయబడిన ఆహార సరకులు మురిగిపోయి వ్యర్థమగుటను గూర్చి రాబోవు భారత అసెంబ్లీ సమావేశంలో నాలుగు అజ్జరనుమెంటు తీర్మానములను పాటింప డిప్యుటి ప్రెసిడెంటు అఖిలచంద్రదత్తగారు నోటీసునిచ్చియున్నారు.

కలకత్తాలో మానవులు తినడానికి వీలుకానివిధంగ 15 వేల మణుగుల ఆహారధాన్యములు రవ, పిండిసరకులు మురిగిపోయినవి. వీటిని ఇతర కార్యాలకు వినియోగింప వచ్చునని ప్రభుత్వమువారు వర్తకులను సూచిస్తూ వాటిని విక్రయింప ఏర్పాటులు గావించుచున్నారు. మొదటి అజ్జరనుమెంటు తీర్మానం ఇందుకు సంబంధించినది.

బెంగాలుకు యెగుమతి చేయవలయునను ఉద్దేశంతో ప్రభుత్వంవారు కడచిన సంవత్సరం బీహారులో 117786 మణుగుల ఆహారధాన్యములను నిలవచేసిరి. కాని ఈ సరకు బెంగాలుకు పంపబడలేదు ఈ సరకంతయు నేడు పూర్తిగ చెడిపోయి ఆహారముక్రింద వుపయోగింపలేకాని విధంగ మురిగిపోయినది. ఈ సరకులను ప్రజలకు పంచిపెట్టవీలులేదని బీహారులోనిరేవనింగు అధికారులు స్పష్టంగా ప్రభుత్వంవారికి తెలిపియున్నారు. ఈసరకును సకాలంలో బెంగాలుకు పంపియుండిన 40 వేలమంది జనులకు ఒక సంవత్సరంపాటు కడుపునిండ ఆహారం లభించియుండెడిది. అఖిలచంద్రదత్తగారి రెండవ అజ్జరనుమెంటు తీర్మానము దీనికి సంబంధించినది. ఖుల్నా రైల్వే కాలనీలోను సిబ్బందులకు బొటానికలు గార్డెన్సులోను నిలవచేయబడి మురిగిపోయిన ఆహారసరకుల గూర్చి దత్తగారు వారి తీర్మానముల నుపపాదింప నోటీసు ఇచ్చియున్నారు.

గాంధిగారికి రాజప్రతినిధికి ఇండియా ప్రభుత్వాధికారుల మధ్య జరిగిన ఈ తెర ప్రత్యుత్తరాలను ప్రకటించుటకు ప్రభుత్వంవారు అనుమతి ఇవ్వనందులకు దత్తగారు మరొక అజ్జరనుమెంటు తీర్మానముపపాదింప నోటీసు ఇచ్చియున్నారు.

సంతానం తప్పక కలుగును

మందు ఖరీదు రూ. 3 లు మాత్రమే



వివాహం ఐనతర్వాత చాలాకాలంవరకు బిడ్డలు కలుగని స్త్రీలు మా మందును వరసగా యేడు రాత్రులు పుచ్చుకొన్న సంతానవతు లగుదురు. 7 రోజులు భర్తసంబంధం లేకుండ మా "ప్రెగ్నాల్" వాడవలెను. 8వ రాత్రినుండి నియమం అక్కరలేదు. ఆమె గర్భవతియగును. ఈ మందు వేలమంది స్త్రీలకు సంతానభిక్షపెట్టింది.

ఒక 'ప్రెగ్‌నాల్' సీసాలో 7మోతాదులుండును. వెల రు. 2/8/- పోస్టేజి రు. 0-9-0 వేరు.

ఆర్డర్లను యీదిగువ అడ్రసుకు పంపుకోండి:—

లేడీ డాక్టర్, జెనానా దవాఖానా, సి. డి. టి. పో. బా. 34, ఢిల్లీ. 2 (2-69)

LADY DOCTOR, ZENANA DAWA KHANA, C. D. T. Post Box 34, DELHI.

ప్యాక్టరి మధురరోడు తిరుచినాపల్లి

కార్యాలయము 129, పెద్దబజారు తిరుచినాపల్లి.

త్రిశతి క్వాలిటి పట్టుపురుగులు

అన్నివూళ్లలో పరాయివ్యాపారులవద్ద దొరకును

N. తిరుమలరావు నాయుడు, బి. ఎ.

కావలెను

అవసరము, సెయింట్ ఆంటోనీస్ ఆర్. సి. హైస్కూలు. యులిమెంటరీ స్కూలులో ఉద్యోగమునకు సెకండ్ గ్రేడ్ తెలుగు గ్రేయుండ్ టీచర్లనుండి దరఖాస్తులు కోరబడుచున్నవి. హెచ్చు ధరల అలవెన్సుతో జీతము రు 40/- లు.— హైయ్యర్ యులిమెంటరీ గ్రేయుండ్ టీచర్ల ఉద్యోగమునకు గూడ ఖాళీ లున్నవి. దరఖాస్తులు కరెస్పాండెంటుకు పంపుకొనవలెను.

నోటీసు

యడ్లపాడుశివారు- దింటెనపాడు గ్రామకాపురస్థుడు గుడివాడ జగన్నాథంను సదరు గ్రామకాపురస్తులు ఉప్పాళ్ల వెంకటసుబ్బయ్య, బోడి వెంకటేశ్వర్లు, పేడూరి యల్లమందయ్యలు కలిసి కొంప్రేసుంట బ్రహ్మయ్య పేర 7-9-1944 న బలవంతము నిర్బంధము చేసి, అక్రమముగాను, అన్యాయముగాను, ప్రతిఫలశూన్యముగాను వ్రాయించుకొనిన ప్రాంతరనోటు చెల్లదనిన్నీ దానిని ట్రాన్సఫరు చేసుకున్నవారు దానివలన యెటువంటి హక్కులుగాని లాభములుగాని పొందజాలరనిన్నీ యిందుమూలముగా తెలియజేయుచున్నాను.

గుడివాడ జగన్నాథం,

17-9-44 మకాం-నర్సరావుపేట.

ప్రకటన

నా కొమారుడగు వెంకటేశ్వర్లు యిటీవలనే మేజరయినాడో అవిభక్తుడుగా యుంటూయున్నాడు నా కుటుంబమునకు నేనె మేనేజరునై యున్నాను మాకు యెవరివద్ద రుణంచేయవలసిన అవుపరం యేమియులేదు నా కొమార్డు తెలివితక్కువవాడున్నూ అమాయకుడున్నూ వ్యవహారజ్ఞానము లేనివాడున్నూ అయివున్నాడు అతనిని చెడు అలవాటులోనికి దింపి మాయచేసి కొద్ది డబ్బుయిచ్చి యెక్కువ మొత్తములకున్నూ అసలు ప్రతిఫలం లేకుండా యున్నూ మోసవిధముగా అతనిచే వ్రాసికొన్న పత్రమును వ్రాయించుటకు కొంతమంది దుష్టులు పూనుకొనియున్నట్లు నాకు తెలియవచ్చినది అట్టివి యేవియూ మమ్ములను బద్ధపర్చజాలవు అతనికి యెవ్వరగన్నూ యేవిధమయిన రుణములున్నూ యివ్వకూడదు అతను నా పోషణలో యున్నాడు.

అంచే అప్పయ్య నిశాని,

యూమని (Via) దుగ్గిరాల, గుంటూరు జిల్లా.

WANTED

WANTED IMMEDIATELY Special Agents on decent terms in the following centres of the Districts named hereunder:

Vizag Dist.: Vizagapatam, Palkonda, Chicacole, Bobbili, Anakapalle & Jeypore.

Anantapur Dist.: Tadpatri, Guntakal and Dharmavaram.

Cuddapah Dist.: Rajampet, Yerlagunta.

Kurnool Dt.: Dhone, Nandikotkoor, Cumbum.

Nellore Dt.: Kanigiri, Gudur, Kavali.

Chittoor Dt.: Madanapalle, Pakala, Chittoor, Kuppam.

Previous experience and Guarantee essential.

Apply to:—
New India Assurance Co., Ltd.,
Nos. 4/5, First Line Beach,
Madras.

పేటెంటులు, ట్రేడ్ మార్కులు

పేటెంటులు, డిజైనులు పేటెంట్లద్వారా రక్షింపబడును. ట్రేడ్ మార్కులు నమోదు చేయబడును. ఆవిష్కరణలు, డిజైనులు నిర్వహింపబడును. లాయరుగారి సంప్రదింపులు జరుపబడును. వారీలు సరసము. విచారణ లకు పో. బా. నెం. 10810. కలకత్తా.

విరేచన బద్ధకం

ఉపేక్ష చేయువద్దు

అట్లా చేస్తే

1. అలసట
2. జీవశక్తి సన్నగిలుట
3. ముఖముమీద దుడతలు
4. చర్మముమీద పొక్కులు
5. నోటి దుర్వాసన
6. తలనొప్పి
7. తలదిమ్మ
8. కడుపునొప్పి
9. శరీరతత్వము బలహీనమొందుట
10. ఇంకా యితర జబ్బులకు కారణమగును

విరేచనబద్ధకమును పోగొట్టి దానివల్ల కలుగు యితర జబ్బులను నివారించుటకు మీరు ఆదరపడవలసినది

కాస్టఫీన్ మాత్రమే

అవి తీపిగానుండు చాకోలెట్ విరేచనకారి ఒళ్లలు

CASTOPHENE

C. 3

గంటల పంచాంగం

తారణ సం॥ ఆశ్వయుజ శు॥ షష్ఠి 1944 సం॥ సెప్టెం 23 శనివారం

శ॥ మ రా 1-31 అనూ రా 8 55 శ్రవణం రా 2-41 మొ 4-19 కు.

కు॥ సప్తమి సెప్టెంబరు 24 ఆదివారం ఆ॥ మ రా 1-32 జ్యే రా 9 31 శ్రవణం లేదు.

ఆంధ్రపత్రిక

తారణ సం॥ ఆశ్వయుజ శు॥ షష్ఠి శనివారము

లోకోద్ధరణ సంఘవైఖరి

శత్రు ఆక్రమణనుండి విముక్తి నందిన దేశములకే కాక, మిత్రరాజ్యముల యుద్ధ నిర్వహణకు కేంద్రముగా నుండి, కరువు పీడలకు లోనైన ప్రదేశములకు కూడ సహాయము చేయవలెననునియమమును లోకోద్ధరణ సంఘ ఆదర్శములలో చేర్చవలెననని సూచన చేయుచూ ఆ సంఘములో భారతదేశపు సభ్యత్వము అమోదించు సందర్భములో భారత శాసనసభ తీర్మానించెను. ఈ సూచన అమోదనకు ఆ సంఘ విషయ నిర్ధారణ కమిటీ సమావేశములో అమెరికా ప్రతినిధుల నాయకుడైన డిన్ ఆమెన్ ఒక తీర్మానమును ప్రతిపాదించెను. భారత ప్రతినిధుల నాయకుడు సర్ గిరిజాశంకర బాజ్‌పాయిగారు దానిని బలపరచుచూ, ఆ తీర్మానము భారత శాసనసభా భావములను ప్రతిబింబింప చేయుచున్నదనిరి. ఈ తీర్మానము అమోదింపబడినప్పటికీ కూడ దాని ననుసరించి, జపానుపై దండయాత్రకు ప్రధాన సైనిక కేంద్రముగా నుండి, ఈ మధ్య పెద్ద కరవు, వ్యాధులు పాలబడిన భారత దేశమునకు, వెంటనే అవసర వస్తు సరఫరాలు పంపబడవని అనుచున్నారు. దీనికి మూడు కారణములు తెలియజెప్పుచున్నారు. ఒకటి, జపాను యుద్ధము తీవ్రమైన కొద్ది రవాణా సౌకర్యముల ఆటంకము ప్రబలవు ననీ, రెండు, భారతదేశము "విరాళ" మిచ్చే ప్రధాన దేశములలో ఒకటనీ, కాబట్టి ఆ విధమైన దేశములనుండి రాబట్టి తిరిగి వారికి ముట్టచెప్పే పద్ధతి, ప్రస్తుతము సంఘ యేర్పాటులో లేదనీ మూడు, శత్రు ఆక్రమణ నుండి విముక్తినొందిన దేశముల అవసర సహాయమునకే పైకము చాలి చాలనట్లుగా యున్నదనీ, యూరపు యుద్ధము మందుగా పరిసమాప్తి పొందుచున్నది కాబట్టి ఆ ప్రదేశమునకు చేసిన ఏర్పాట్లున్నంత సాకల్యముగా ఆసియాలోని ప్రాంతములకు తయారు కాలేదనీ వాదించుచున్నారు. అసలు సహాయమును అపేక్షించుచూ విజ్ఞప్తిచేయవలసిన భారత ప్రభుత్వము నుండి తమ కేమీ విజ్ఞాపన వచ్చియుండలేదని, ఉద్ధరణ సంఘ డైరక్టరు జనరలు లెహామాన్ గారు పత్రికా ప్రతినిధుల సమావేశములో చెప్పిరి.

ప్రస్తుత అవసర సహాయమునకు అడ్డంకుబుగా చెప్పబడిన ఈ కారణము లన్నియు సాంకేతికము నవిగాని, నిజముకు, నెగ్గలేని అడ్డంకు లేమాత్రము కావు. భారత ప్రభుత్వము విజ్ఞాపన చేయలేదన్నది వీరు చెప్పిన అటంకములలో ప్రధానమైనది. అసలు సంఘ ప్రముఖుల వైఖరి ఈ విధముగా నున్నపుడు భారత ప్రభుత్వము విజ్ఞాపన చేయుటకు ఎలా సాహసిస్తుంది? భారతశాసనసభ చేసిన సూచన సూత్రమును ఈసంఘము వారు అమోదించి యుండనకదా?

రవాణా సౌకర్యముల బాధ యుద్ధము ఉన్నంత కాలము తప్పదు. మిత్రరాజ్యములు జపానుపై చేయ తలపెట్టిన దండయాత్ర ప్రారంభము కాకమునుపే రవాణా సౌకర్యముల ఇబ్బంది తీవ్రముగా యున్న, సాయోత్తు దండయాత్ర ప్రారంభమైన పిమ్మట మరింత తీవ్రమవుతు గదా? ఈ లోపల దానితోపాటు భారత ఆహారస్థితి మరి దిగనాసిల్లి పోవునుగదా? తూర్పురంగమున యుద్ధము నకు ప్రధాన సైనిక కేంద్రమైనపుడు కారుణ్యకారణములే కాక, సైనిక కారణముల ననుసరించి కూడ భారత ఆహారస్థితిని చక్కబరచుటకు అవసరమైన సహాయమును తక్షణము చేయుట అవసరము ఇపుడు ఉపేక్షించిన, జపానుపై దండయాత్ర ప్రారంభించే సమయమునకు పరిస్థితిని అసలు చక్కపరుపజాలరు. ఈసంగతిని గమనించే వెనుక మధ్య ప్రాచ్యదేశములకు భారతదేశమునుండి అన్నివిధములైన ఆహార సరకులను అతి తొందరగా తీసికొనిపోయినది! భారత దేశ విషయమునకూడ ఆవిధముగ చేయవలెననుభావము లోకోద్ధరణ సంఘమువారికి కలుగకపోవుట అసాధారణము. ఎప్పుడో పరిస్థితులు ముంచుకు వచ్చిన పిమ్మట త్వరపడి ప్రయోజనము లేదు. ప్రస్తుత మిక్కడ నున్న మిత్రరాజ్య సైనికావసరములనేకము భారతదేశము తృప్తిపరచుచుండగా భారత ప్రజల ఆహారావసరములను, ఆ రాజ్యములవారు గమనించకపోవుట విషాదము.

క్విబెక్ సమావేశమే ఫిలిప్స్‌కు సమాధానం?

వాషింగ్టన్ పోస్ట్ సంపాదకీయం

లండను, సెప్టెంబరు 20: ఫిలిప్స్ తన నివేదికలో తెలియపరచిన కొన్ని అభిప్రాయాలను విశదీకరించడానికి క్విబెక్ సమావేశం సహాయపడిందని వాషింగ్టన్ పోస్ట్ పత్రిక ఈరోజు ఒక సంపాదకీయాన్ని ప్రకటించింది. ఇందులోని ముఖ్యాంశాలు ఇవి: ఫిలిప్స్ తన నివేదికను పంపి ఇప్పటికి 16 నెలలైంది. జపానుపై జరిగే యుద్ధంలో బ్రిటిష్ ప్రభుత్వం నామమాత్రమైన సహాయాన్ని మాత్రమే చేస్తారని ఫిలిప్స్ అన్నాడు. ఫిలిప్స్ వెలిబుచ్చిన ఈ అభిప్రాయాన్ని ఇప్పటిమాట అలా వుంచినప్పటికీ 16 నెలలక్రితంకూడా ఎవరూ అంత తీవ్రంగా పాటించి వుండరు. జపానుపనిపట్టేటప్పుడు బ్రిటన్ పూర్తిగా దానే విషయం ప్రత్యేక సంస్థలవల్లనే బోధపడుతున్నది. గత 16 మాసాల వాస్తవ ఫలితాలే ఇందుకు నిదర్శనం. ప్రస్తుత భారతసైన్యం కేవలం కదుపు కట్టడానికి చేరింది నన్నది ఫిలిప్స్ ప్రకటించిన మరొక అంశం. అంటే బ్రిటిషు రాజ్య రక్షణసమాత్రమే పోరాడుతున్నదనేగాని భారతదేశ రక్షణకు కాదని ఫిలిప్స్ అభిప్రాయం. బ్రిటిషువారు తమ యుద్ధసమయ వాగ్దానాలకు భిన్నంగా ప్రవర్తిస్తారని నమ్మేవారు తప్ప, ఇతరులవలె ఈ మాట నమ్మరు; ఐతే వాస్తవ పరిస్థితి అదికాదు. భారతసైన్యం వైశ్యసమస్యలు తక్కువస్థాయిలో వున్నవి అని ఫిలిప్స్ చెప్పిన మరొక మాట. ఇవి కూడా నిజం కాదని భారతసైన్యం సాధించిన అమోఘ విజయాలే తెల్పిచేసినవి. ఈ పరిస్థితులలో ఫిలియం ఫిలిప్స్ తనపాత నివేదికకు భిన్నంగా భారతసేనల వైశ్యాన్ని ప్రస్తావిస్తాడని నమ్మకం. క్విబెక్ సమావేశం వల్ల ఈ అపోహలు తొలగి పోయినవన్న మాట.

సైనికుల సంఘర్షణ

శ్రీనగరం చేరుచు శ్రీకూర్మాం గ్రామందున గ్రామస్థులను మిలిటరీ సైనికులు తుపాకులతో కాల్చిన సందర్భమున 6 గురు అరెస్టుచేయబడినవనియు, పూర్తి సమాచారము జరుగుచున్నదనియు అధికారికత్యా తెలియుచున్నది.

లోకోద్ధరణసంఘ సహాయము

ఇండియా విషయమై 'పాలిసీకమిటీ' తీర్మానము

మాంట్రియల్, సెప్టెంబరు 21: భారత దేశములో క్షామము, జాడ్యములు వచ్చిన యెడల భారతదేశమునకుగూడ సహాయము చేయు లోకోద్ధరణ సంఘమునకు అధికారమొసంగు తీర్మానమును లోకోద్ధరణ సంఘముయొక్క 'పాలిసీకమిటీ' వారు అమోదించిరి.

తీర్మానము ననుసరించి చర్యగైకొన్న ప్రతిసందర్భములోను డైరెక్టరు జనరలు ఆచర్యనగూర్చి తరువాతి కౌన్సిలుసభలో తెలియజేయవలెనను షరతును సోవియటు రాయబారవర్గమువారి సూచనపై కమిటీ వారు కలిపిరి.

లోకోద్ధరణ సంఘ ఆదాయ వ్యయపట్టిక

1945 సం॥లో పరిపాలనా సంబంధములగు ఖర్చులకుగాను 25 లక్షల పౌనుల ఆదాయ వ్యయపట్టిక అంచనాలను అమోదింపవలసినదని లోకోద్ధరణ సంఘ డైరెక్టరు జనరలగు 'హెర్‌బర్ట్ లేమన్' గారు సదరు సంఘ 'కౌన్సిలు' వారిని కోరియున్నారు. అవసరములకుగాను 8 లక్షల 75 వేల పౌనులు రిజర్వుగా నుండుటవసరమగునని ఆయన సలహానిచ్చెను. 1945 సం॥ములో పరిపాలనా సంబంధములకు ఖర్చులకుగాను మొత్తం 28 లక్షల 75 పౌనులు అంగీకరింపవలసినదని కోరినప్పటికి, 1944 సం॥ బడ్జెటు బాకీతు సొమ్ము 10 లక్షల పౌనులు ఖర్చుగా పుండనిలచియుండుటచే సంఘ ముయొక్క చేయుచున్న ప్రభుత్వములవారు అదనముగా 18 లక్షల 75 వేల పౌనులను మాత్రము అమోదింపవలసియున్నది.

సహాయమునకై భారతసంస్థల విజ్ఞప్తి

లండన్, సెప్టెంబరు 21: భారతదేశమునకు ఆహారపదార్థములు, మందులు యింకను అవసరమని యిటీవల వచ్చిన వార్తలవల్ల తెలియుచుండుటచేత బిరోపాదేశములతోబాటు భారతదేశమునకు గూడ సహాయము చేయవలెనని కోరుచు బ్రిటిష్ విశ్వవిద్యాలయముల భారత మోమసంఘ కార్యదర్శి యగు డి. ఎస్ సేన్ గారు లోకోద్ధరణ సంఘ డైరెక్టరు జనరలగు గవర్నరు లేమాన్ గారికి కేబిలువార్త పంపియున్నారు.

లండను నుండలి భారత మోమసంఘ పక్షమున ఏ. ఎన్. బోసుగారుగూడ యిట్టి విజ్ఞప్తిని కూడ దానిని లేమాన్ గారికి పంపియున్నారు.

మానవుల జీవితవిశేషాలు

రూపించగల అస్థిశకలాల సంగ్రహం

పూనా, సెప్టెంబరు 21: వెయ్యేళ్లనాటి మానవుల జీవితి విశేషాలను రూపించగల మానవాస్థిశకలాలు కొన్ని పూనాలోని డెక్కన్ కాలేజి పోస్టుగ్రాడ్యుయేట్ రిసర్చి ఇన్‌స్టిట్యూటువారి ఆమూల్యవస్తు భాండాగారంలోకి కొత్తగా ఎక్కాయి. ఇండియాలోకెల్ల ఇవే కొత్తయిన కొన్ని ఎముకల రకాలున్నవి, ఎముకల పరికరాలున్న ఈ మధ్యనే సదరు ఇన్‌స్టిట్యూటు వారు సాగించిన భూగర్భ పరిశోధనల్లో బయటపడి, అదృష్ట వశాత్తుగా వారి చేతులకు చిక్కాయి. ఈ ప్రాచీన శిథిలాలను, ఈ ఇన్‌స్టిట్యూటువారు చేస్తున్న అమూల్య పరిశోధనలనూ గతవారం ఇన్‌స్టిట్యూటును దర్శించవచ్చిన బొంబాయి గవర్నరుగారు స్వయంగా తిలకించి మిక్కిలి ఆశ్చర్యానందాలను వెలిబుచ్చారు. ఈ ఇన్‌స్టిట్యూటువారి ప్రాచీనవస్తు భాండారంలో 50 వేల యేండ్లనాటివని రూఢిపడ్డ శిలా పరికరాలు కూడా చాలా వున్నాయి. 'ఖడ్గాకుల కాలం'నాటి ఫర్నియన్, అగేట్, మరాఠీ వ్రాతప్రతులు కూడా బోలెడన్ని వున్నాయి. ప్రస్తుతం ఈ ఇన్‌స్టిట్యూటువారు భారతదేశ చరిత్రలోనూ, భాషాశాస్త్రాలలోనూ, సాంఘిక శాస్త్రంలోను మఖ్యాతిముఖ్యా పరిశోధనలు సాగిస్తున్నారు.

టోకియోకు జర్మను రాయబారుల రాక

వాషింగుటను, సెప్టెంబరు 21: ప్రాక్పశ్చిమ యుద్ధరంగాలలో జర్మనుసేనలు వెనుకకు తగ్గుచున్నను జర్మనస్థితి అంత విషాదకరంగా లేదని జపాను ప్రభుత్వంవారికి నచ్చచెప్పుటకై జర్మనినుండి ఒక రాయబారవర్గం టోకియో చేరినట్లు తెలియుచున్నది.

జర్మనస్థితి నాటికి విషమంగ పరిణమిస్తున్నదని ఒర్లిలోని జపాను రాయబారి టోకియోకు రిపోర్టులు పంపియుండెను. ఇటీవలనే హిట్లరు ఈ రాయబారితో దీర్ఘకాలము సంభాషణము జరిపినట్లు వార్తలు ప్రకటింపబడెను. జపానుకు నన్నచెప్పుటకై ఈ రాయబారవర్గాన్ని హిట్లరు పంపినట్లు తెలియుచున్నది.

ప్రధానమంత్రిన మిత్రవశం

హాలెండులో నిజ్మిగెన్ వద్ద మిత్రదళాల కత్తెరవ్యూహ పలితం

ఆర్నెమ్‌నుంచి జర్మనులు ఖాళీచేస్తున్నారు?

లండన్, సెప్టెంబరు 21: బ్రిటిష్ సేనలు, అమెరికన్ పారాషూట్‌దళాలు నిజ్మిగెన్ వద్ద వాల్‌నదిపైవున్న వంతెనను చెక్కుచెదరకుండా పట్టుకున్నవని బ్రస్సెల్స్‌నుండి బి బి సి. ప్రతినిధి ప్రకటిస్తున్నాడు. ఇది అతి ప్రధానమైన వార్త అనీ, బ్రిటిష్‌ద్వితీయ సైన్యం మిత్ర పారాషూట్ దళాల్, లెక్‌నదుల మధ్యభాగంలో కలుసుకొన్నట్లు ఇందువల్ల బోధపడుతున్నదనీ రాయిటర్ విలేఖరి తెలియజేస్తున్నాడు.

జనరల్ ఐసెన్‌హోవర్ కార్యాలయ ప్రకటన ఇలా తెలియజేస్తున్నది "నిజ్మిగెన్ ప్రాంతంలో ఘోరయుద్ధం జరిగింది. మిత్రభూతలదళాలు, పారాషూట్ సేనల సంధింపు జరిగింది మిత్రసేనలకు స్వాధీనమైన భూభాగం విస్తరించబడింది. విమానాల ద్వారా అదనపు పారాషూట్ బలాలు దిగినవి."

రైన్‌నదినే హాలెండులో ప్రవహించే భాగాన్ని "వాల్‌నది" అని పిలుస్తారు.

ఉత్తరదిశనుంచి అమెరికన్ సేనలు, దక్షిణదిశనుంచి బ్రిటిషుదళాలు ఒకేసారి విజృంభించి అద్భుతమైన కత్తెర వ్యూహాన్ని పన్ని నిజ్మిగెన్ వద్ద వున్న వంతెనను పట్టుకున్నవని 'సుప్రీమ్' కార్యాలయంనుంచి రాయిటర్ ప్రత్యేకవిలేఖరి వ్రాస్తున్నాడు. ఇది చాలా ప్రధానమైన వంతెన. ఈ వంతెనను ధ్వంసం చేయడానికి జర్మనులు సంసిద్ధపడ్డారు. కాని, అవతలివైపున ఇంకా చాలామంది జర్మను సైనికులు మిగిలి వున్నందువల్ల ధ్వంసం చేయడానికి వారు సాహసించలేదు.

టాంకుల విజృంభణ

జనరల్ డెస్సీ టాంకులు బలీయమైన జర్మనురక్షణలలో నుంచి ఆర్నెమ్ వద్దవున్న మిత్ర పారాషూట్ సేనలను కలుసుకోడానికి గతరాత్రి చొచ్చుకుపోతున్నవి.

అమెరికను పారాషూట్ సేనలు నిజ్మిగెన్‌కు ఆవలగావాల్‌నదిని (ఇదే హాలెండులోని రైన్‌నది భాగం) దాటినవనే వార్తను, వంతెన ఆక్రమణ వార్తను 'సుప్రీమ్' కార్యాలయం ధృవపరచస్తున్నది.

ఆర్నెమ్‌నుంచి ఖాళీ?

ఆర్నెమ్ పట్టణం భుగభుగమని పొగలు గక్కుతున్నదనీ, జ్వాలామయమైందనీ జర్మను విదేశవార్తాసంస్థ ప్రకటిస్తున్నది పట్టణంలో అక్కడక్కడ కందకాలు తవ్వుకుని ఇప్పటికీ ప్రతిఘటన సాగిస్తున్నట.

ఈ పట్టణంనుంచి తూర్పుదిశగా జర్మను వాహనాలు తరలిపోతున్నట్లు మిత్ర పర్యాలోకన విమానాలు చూసివచ్చినవని విమానదళాలతో వున్న రాయిటర్ ప్రత్యేక విలేఖరి వ్రాస్తున్నాడు. ఇప్పటికి వరసగా ఐదురోజులనుంచీ హాలెండులోని మిత్ర పారాషూట్‌సైనికులకు-ముఖ్యంగా ఆర్నెమ్‌వద్దనున్నవారికి అదనపు సైనిక సహాయం, సరఫరాలు అందజేయబడినవని కూడా ఇకడి తెలియజేస్తున్నాడు.

నిజ్మిగెన్‌వద్దవున్న వంతెనూ మ్రమే మిత్రవశమైందిగాని, నిజ్మిగెన్ పట్టణం శత్రునిర్మూలనమైందని చెప్పడానికి వీల్లేదు నిజ్మిగెన్ ప్రాంతంలో ఇప్పటికి కొన్ని జర్మన్ టాంకులు వున్నవిగాని, ఆ ప్రాంతమంతా దాదాపు మిత్రవశమైనట్లే ఎస్కార్ట్ - మ్యూస్ కాల్వపై వున్న బ్రిజ్జిహెడ్ ద్వారా మిత్ర ఆయుధసామగ్రి ధారావాహినిగా పోతున్నది.

ఆర్నెమ్‌వద్ద మిత్రసేనలు జరిపిన దాడులన్నీ తోమివేయ బడినవనీ, లూన్‌బిల్గీ ప్రాంతంలో జర్మన్ సేనలు పట్టణ పొరిమేర్లలోకి తిరోగమించినవనీ జర్మన్ ప్రకటన తెలియజేస్తున్నది.

వంతెనల యుద్ధం

మిత్రసేనలు సీజ్‌ఫ్రీడ్ శ్రేణిపై పక్కవాటుగా దెబ్బతీసి, పార్శ్వభంగ ప్రమాదం కలిగించగలవా, లేవా అనేవిషయం ప్రస్తుతం వంతెనలకోసం జరుగుతున్న యుద్ధమే నిర్ణయిస్తుందని రాయిటర్ ప్రత్యేక విలేఖరి వ్రాస్తున్నాడు. వంతెన కోసం యుద్ధం త్వరితగతిని ఇక మిన్నుముట్టి సాగబోతున్నది. ఆర్నెమ్‌వద్ద లేక నదిపైనా, నిజ్మిగెన్ వద్ద వాల్‌నదిపైనా వున్న వంతెనే ఇది. నిజ్మిగెన్‌వద్ద గత 24 గంటల నుంచీ భయంకరమైన యుద్ధంసాగి ఇప్పుడే కొంత ఉపశమించింది. ఆర్నెమ్, నిజ్మిగెన్ లవద్ద యుద్ధం మిత్ర సేనలకే అనుకూలంగా వున్నది. ఐడ్‌హోవెన్‌కు ఉత్తరంగా జనరల్ డెస్సీసేనలు కొట్టిన గండి ఎంతప్రధానమైనదో జర్మనులకు తెలియని విషయం కాదు. హాలెండులో జర్మన్ సైనికులకు సంఖ్యాబలం వున్నప్పటికీ అదంతా కప్పలతక్కెడగా వున్నది. శిక్షణపొందినవారు, పొందనివారు అన్నిరకాలవారు వున్నారు. ఐతే వారి మనోనిబ్బరంమాత్రం చెదరకుండానే వున్నది పటుకరంగానే పోరు సాగిస్తున్నారు. దక్షిణ హాలెండునుంచి జర్మన్ భూభాగంలో మిత్రసేనలు మరొక చోట చొచ్చుకపోయి మెస్సెన్‌లోను చేరినవి. ఇంహార్లెన్‌కు ఈశాన్యంగా 5 మైళ్లలో వున్నది. ఇక్కడ జర్మనులు ఘోరమైన ఫిరంగికాల్పులు సాగించారు.

ఐండ్‌హోవెన్‌కు తూర్పుగా, పశ్చిమంగావున్న మార్గాన్ని బ్రిటిష్ సేనలు 20 మైళ్ల వరకు విస్తరింపజేసినవి. ఐండ్‌హోవెన్ రస్తాకు 8 మైళ్ల తూర్పుగావున్న హీజ్ పోమెరెన్ అనే పట్టణాలకు మిత్రసేనలు చేరినవి. పశ్చిమంగా వున్న విల్‌బ్రైట్ ద్యూశిల్ పట్టణాలు కూడా వశపడినవి.

గాంధీ - జిన్నా సంప్రతింపులు

1 వ పేజీ తరువాయి

విషయములలోనురాజీకుదరకున్నా కార్యాచరణకు అవసరమగు విషయములపట్ల రాజీకుదుర్చుకొని యితర అంశములపై చర్చ మరొక సమయమునకు వాయిదా వేసికొనెదరనియు ఇచ్చటి విషయజ్ఞులు అభిప్రాయపడుచున్నారు.

ఆశాలేఖ

ఇన్ పండుగకు ముందుదినం ప్రార్థనసమయంలో సంభాషణల అనుకూల పర్యవసానం సూచిస్తు మహాత్ముకు గానించిన ప్రకటనలోని ఆశాలేఖను ఆధారంగ గైకొని ఉభయ నాయకులమధ్య అన్యోన్యతను వృద్ధిచేయ ఇచ్చట ప్రయత్నములు జరగుచున్నవి. ఇద్ పండుగ నాడు గాంధిగారు జిన్నాకు ఆశీస్సులు పంపుచు నాలుగు చపాతీలు కూడ పంపినట్లు రూఢిగ తెలియుచున్నది. నేటిదినం సాయంకాలం గాంధిగారు జిన్నాభవనమునుండి బిర్లాభవనమునకు నడచివచ్చుచుండగ 'సాయంకాలం ప్రార్థనలకు జిన్నాగారిని మీరు ఆహ్వానింపరాదా" అని కొంత మంది పత్రికా ప్రతినిధులు గాంధిగారికి సూచించిరి. ఇది ఎంతో విలువైన సూచనయను అభిప్రాయం తెలుపునట్లు ఒకచిరునవ్వునవ్వి 'మీరందరు గొప్ప పలుకుబడి కలిగిన పెద్దలు కదా? నా ప్రార్థనలలో పాల్గొనవలెనని జిన్నాగారిని మీరెందుకు ప్రోత్సహింపరాదు" అని భావగర్భితమగు ప్రత్యుత్తర మొసగిరి. (యు ప్రె)

ఐసెన్ హోవర్ పక్షపాతం?

అమెరికా వ్యాపారస్తుల పట్లు

వాషింగ్టన్, సెప్టెంబరు 21: అమెరికన్ వ్యాపారసంస్థలప్రతినిధులు 'సుప్రీమ్' కార్యాలయంవారి అనుమతితో ఫ్రాన్సులో ప్రవేశిస్తున్నారనీ, బ్రిటిష్‌వారికి అనుమతి ఇవ్వడం లేదనీ బ్రిటిష్‌పత్రిక 'డెయిలీ మెయిల్' ప్రకటించింది.

అమెరికన్ విదేశాంగశాఖ ఈ ఆరోపణలను గురించి ఒకప్రకటనలో, ఈపత్రిక చేసిన ఆరోపణలు బ్రిటిషుప్రభుత్వాన్ని నొప్పించేయత్నం చేయలేదని తెలియజేస్తున్నది. అమెరికా యుద్ధమంత్రి హెన్రీ స్టిమ్సన్ ఈ ఆరోపణను గురించి తానే మివ్యాఖ్యా నించలేక పోతున్నానని యూరపియన్ యుద్ధరంగప్రాంతంలో యుద్ధంతో సంబంధం లేనివాళ్లు ఎంత తక్కువమంది వుంటే అంత మంచిదని ఒక సూచన మాత్రం చేశాడనీ, లండన్ 'డెయిలీ మెయిల్' వ్రాతలు ఎలావుండేదీ అందరికీ తెలిసినవేకదా అనీ తోసివేశాడు.

ఇదివరలో ప్రపంచపర్యటనం చేసిన అమెరికను సెనెటర్లు ఎనుగురిలో ఒకడైన సెనెటర్ రాల్ఫ్ బ్రూస్టర్ ప్రోగ్రెస్ మెయిల్ ఇలా అభిప్రాయపడుతున్నాడు: "ప్రపంచంలో ఏదో ఒక చోటనైనా మన త్వరితత్వరగా కదలిపోగలిగామని నేను సంతోషపడుతున్నాను. ఇతరులకు లేని ప్రయోజనాన్ని దేన్నీ మనం కోరడంలేదు. యుద్ధం ఒకవైపు సాగుతుండగానే, కార్యరంగానికి సంబంధించిన విషయాలను గురించి ఉభయప్రభుత్వాల ప్రతినిధులు నిర్ణయించేసుకోవడం అవసరం. జనరల్ ఐసెన్‌హోవర్ సర్వదా న్యాయబుద్ధినే ప్రదర్శిస్తాడు."

పిలిపైనులలో సైనికశాసనం

మెల్బోర్న్, సెప్టెంబరు 22: హాల్మెహేరాదీవుల సమూహంలోని మొరోటైదీవియందు మిత్రసేనలు మొదట దిగిన స్థలంలో కాకుండా ఉత్తర దక్షిణ ప్రాంతాలలో కొత్తగా మరి రెండుచోట్లలో అమెరికనులు దిగారని టోకియో రేడియో వెలిపిన వార్త యిక్కడ అందుకోబడెను.

ఆధ్యక్షుడు జోసఫ్ లారెల్ గారు సైనిక శాసనం నేటినుండి అమలులో వచ్చుచున్నట్లు ఒక ప్రకటన గానించిరి.

(రాయిటర్)

డా॥ అంబేద్కర్

డా॥ అంబేద్కర్ గారు నిన్నరాత్రి మద్రాసు వచ్చారు. ఇవాళ మధ్యాహ్నం 3 గం॥ లకు ఆంధ్ర వాణిజ్య సంఘంవారిని కలుసుకొన్నారు

జపాన్‌బలం ఉడిగిపోలేదు

అడ్మిరల్ చస్టర్ నిమిట్జ్ ప్రకటన

శత్రుసేనల హతమార్చడానికి మిత్రసైనికనిపుణులఆలోచన

క్విబెక్, సెప్టెంబరు 18: త్వరలో జపానుపై పూర్తి విజయం లభిస్తుందని క్విబెక్ సమావేశంలో పాల్గొన్న సైనికాధికారులెవరూ తలంచుట లేదని 'న్యూయార్క్ టైమ్స్' విలేఖరి వ్రాస్తున్నాడు.

జపానుకు 118 డివిజన్ల సేన ఉందనీ, ఒక్కొక్క డివిజనులో 20,000 సైనికులున్నారనీ అంచనా వేయబడింది. అంటే 2,260,000 సైనికులు ఉన్నారు. వైరృతి పసిఫిక్‌లో 22 దళాలూ, (440,000 మంది సైనికులు) తాయిలాండ్, బర్మాలో 15 దళాలు (300,000 సైనికులు) చైనాలో 37½ డివిజన్లు (750,000 మంది సైనికులు) మంచూరియాలో 21½ డివిజన్లు (430,000 మంది సైనికులు) జపానులో 17 డివిజన్లు (340,000 మంది సైనికులు) ఉన్నారు.

"గతవారం చైనాసంచివర్గానివార్తలు ప్రస్తుతస్థితి ప్రమాదమును స్పష్టంచేసినవి. పసిఫిక్ దీవుల పునరాక్రమణ, సముద్రాలోనుంచి జపాన్ నౌకాదళాలను తొలిపారవేయడం, జర్మనీపై జరిగించినట్లు జపాన్‌పై బాంబులు వేయడం చాలదని సైనికాధికారుల వాదన మరీ బలపడింది. ఆశియా ఖండమీద జపాన్ సైన్యం ఓడింపబడి జపాన్ ఆక్రమణ కిందనున్న భూభాగం అంతా తిరిగి స్వాధీనపర్చుకోనంతవరకూ జపాన్‌యుద్ధంలో విజయం సాధ్యంకాదని వీరి నిశ్చితాభిప్రాయం. యుద్ధంలోనుంచి చైనావారిని తోలగించడానికి ఇటీవల జపాన్ చేసిన యత్నం రాజకీయపు పెత్తేగాక సైనికవ్యూహంలో ఒకభాగంగా కూడా ఇటీవ భావింపబడుచున్నది.

జపానుసేనపై ఆసియాగడ్డమీద పూర్తి విజయాన్ని సాధించకపోతే 1950 లో జర్మనీ మరోయుద్ధంగురించి ఆలోచించగలస్థితిలో ఉన్నట్లే రేపు జపాను కూడా వుంటుందని సైనిక నిపుణులవాదన. చైనాలోనూ, ఆసియాలోనూ, స్వలాభంగల బ్రిటిష్‌వారు కేవలం విమానదాడులవలనూ, నౌకాయుద్ధాలవల్లనూ, చైనాకు, ఏషియాకు విమోచనం సాధ్యంకాదంటారు. అంతేగాదు ఎన్నోసంవత్సరాలుపట్టినా ఏషియాభూభాగంపై యుద్ధంచేసి జపాను సైనికశక్తిని పూర్తిగ నాశనంచేయాలని బ్రిటిష్‌వారి మతం. అయితే ఈ అభిప్రాయానికి, వెంటనే నౌకాయుద్ధాలుచేసి జపాన్ నడిగడ్డపైకి యుద్ధం తీసుకువచ్చాలనే అభిప్రాయానికి వైరుధ్యం ఏమీలేదు."

అడ్మిరల్ నిమిట్జ్ ప్రకటన

పసిఫిక్ రంగం స్వాధీనాధ్యక్షుడైన అడ్మిరల్ చస్టర్ నిమిట్జ్ చికాగోలో జరిగే 'అమెరికా లీజియన్' సమావేశంకు ఒక

తరువాత

బైనిన్ అమారా సేవించుటకు ముందు

ధాతుపుష్టి తగ్గినవారికి, రక్తము క్షీణించిన వారికి, నిస్సత్తువగా నున్నవారికి బలము, ఆరోగ్యము, సుఖము కలుగుటకు బైనిన్ అమారా అత్యవసరము. మరియు జ్వరానంతరము బైనిన్ అమారా బలవర్ధకౌషధముగా పనిచేసి, సంపూర్ణ ఆరోగ్యమును చేకూర్చును.

తయారు చేయువారు :

అలెన్ అండు హాన్‌బరీస్ లిమిటెడ్.

(ఇంగ్లండులో ఇన్‌కార్పొరేటు కాబడినది.)

క్లైవ్ బిల్డింగ్స్, కలకత్తా.



నీరసమునకు, బైనిన్ అమారా.

పండిత నౌరిరామశాస్త్రి వారి ఆయుర్వేద నిలయములో అన్ని ఆయుర్వేద ఔషధములు దొరకును. అగత్యములకు, శీఘ్రముగా పంపబడును.

ఇప్పుడే చేరినవి

ఆఫ్‌గన్, బెల్లూచిస్థాన్ ఎండిన పండ్లు, కాయలు

* ఇరాకి ద్రాక్ష *

నలుపు — పసుపు — పండు.

* ఎండు కొబ్బరి *

130 పౌండు కేసులలో

* పక్కలు *

శ్రేష్ఠమైన బ్రాండు రకం

* ఊరిరికాయలు (చిన్నవి) *

ఒప్పందములకు రంగు చేయుటకు, మందులకు వ్యాపారస్థులకు ప్రత్యేక రేటుగా ఇవ్వబడును.

M/S. Siqueira & Son,
Fort Street, Bombay.

కర్పూరారిష్ట

అంటువ్యాధుల రోజులలో కలరా, అజీర్ణానికి ప్రశస్తమైన ఔషధం.

వెల రు. 0-12-0. పోస్టేజి రు. 0-9-0.

కస్తూరి - కల్ప - రసాయనం

కస్తూరికలిసిన ఔషధం. టైఫస్, టైఫాయిడ్, ఉష్ణము, స్మారకము తప్పుట, మూర్ఛలు మొదలగువాటికి ప్రశస్తమైనది.

వెల రు. 1-8-0. పోస్టేజి రు. 0-9-0.

KAVIRAJ
N. N. SEN & CO., LTD.,
AYURVEDIC CHEMISTS, DRUGGISTS & PHYSICIANS,
18/1&19, Lower Chitpur Road
CALCUTTA.

లోకల్ స్టాకిస్టులు:
రవి అండ్ కో, బందర్ వీధి, మద్రాసు.

పాపులర్ టాయ్‌లెట్ పౌడరును

